క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం: ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాని జబ్బులకు ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న 26 మంది బాధితులకు మంజూరైన రూ.34.45 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన నివాసంలో అందజేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

చెన్నేకొత్తపల్లి: సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఓబుళంపల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న వైద్య శిబిరానికి వచ్చే వారు ఆధార్ కార్డు, సెల్‌ఫోన్ తీసుకురావాలన్నారు.

గుండెపోటుతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి



రాజశేఖర్‌రెడ్డి (ఫైల్)

ధర్మవరం: పట్టణంలోని 40వ వార్డు కౌన్సిలర్ సుజాత భర్త, వైఎస్సార్ సీపీ నాయకుడు రాజశేఖర్‌రెడ్డి గుండెపోటుతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

వినతిపత్రం అందజేత

కదిరి అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం ఆర్డీఓ రాఘవేంద్రకు పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఆర్డీఓతో పాటు కదిరి ఏటీఓకూడా వినతిపత్రం సమర్పించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆత్మారెడ్డి, నరసింహారెడ్డి, నాగభూషణంగౌడ్, నందప్ప, సుబ్బరాయుడు భవానిరావ్ తదితరులు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు గురువారం ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈయూ రాష్ట్ర కార్యదర్శి నబీరసూల్, సత్యసాయి జిల్లా కార్యదర్శి జీవైపీ రావు, వైస్ ప్రెసిడెంట్ ఆర్‌ఎస్ రెడ్డి, డిపో అధ్యక్షుడు దివాకర్, కార్యదర్శిశంకర్, సుధీందర్, చంద్ర, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

కనగానపల్లి: మండలంలో ఉపాధి పనులపై చేపట్టిన సామాజిక తనిఖీపై శుక్రవారం ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను దృష్ట్యా ధర్మవరంలోని ఏపీడీ క్లస్టర్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి, సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీ నివేదికను చదివి వినిపిస్తారన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం

కదిరి టౌన్: పట్టణంలోని వికలాంగుల భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాబున్నీసా మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అలాగే మున్సిపల్ పరిధిలోని రెడ్స్ భానుజా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో యూనియన్ నాయకురాళ్లు శాంతిబాయి, కమలమ్మ, నాగమణి, అమరావతి, సీఐటీయూ నాయకులు జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్ అలీ, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ ఇందుకూరి నారాయణరెడ్డి, చంద్రాయుడు తదితరులతో కలిసి ముదిగుబ్బలోని 5, 6 వార్డుల్లో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ మూడున్నర సంవత్సరాల్లో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ లబ్ధిదారులకు బుక్‌లెట్‌లను అందజేశారు. అదే విధంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్, కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటుదాం

- ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి



బొంతలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

కదిరి అర్బన్: శాసన మండలి ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన నివాసంలో ఎమ్మెల్సీ ఎన్నికలపై మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు కేవలం 4 రోజులు మాత్రమే సమయం ఉందన్నారు. పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ముఖ్యంగా 13వ తేదీన రథోత్సవం ఉంటుందని ఓటర్లు రథోత్సవానికి వెళ్లే ముందు రథోత్సవం ముగిశాక వారిని కలసి ఓటే మన అభ్యర్థికే వేసేలా చూడాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌కు ఏజంటును నియమించుకోవాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఏజంట్లు పోలింగ్ బూత్ వద్ద ఉండేలా చూడాలన్నారు.

ప్రతి ఓటు పోల్ కావాలి

తనకల్లు: త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు పోల్ అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బొంతలపల్లి, మల్లిరెడ్డిపల్లి, కోటపల్లి, గేమేనాయక్‌తండా, తవళం, ఈతోడు గ్రామ సచివాలయాల పరిధిలోని గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రాడ్యుయేట్స్ ఓటర్లను గుర్తించాలన్నారు. పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్‌లో అభ్యర్థుల పేర్ల పక్కన మొదటి ప్రాధాన్యత ఓటుగా ఒకటో నంబర్ వేయాలని సూచించారు. మార్చి 18వ తేదీ నుంచి కొత్తగా ఎన్నికైన గృహ సారథులు ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యుడు జక్కల ఆదిశేషు, సర్పంచులు నాగేంద్ర, మునేనాయక్, మండల సచివాలయాల కన్వీనర్ హేమశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాసులు, ఈశ్వరప్ప, నాయకులు శ్రీనివాసులనాయుడు, కుర్లి శివారెడ్డి, శ్రీహరిరెడ్డి, నీలకంఠారెడ్డి, రామమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం..

- **నల్లమాడ:** ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం నల్లమాడలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గ్రామ సచివాయాలతో పాటు పట్టభద్రులైన ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్, మాజీ కన్వీనర్ పారకల రామాంజనేయులు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ ఏ.గంగిరెడ్డి, వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, నాయకులు పీవీ భాస్కర్‌రెడ్డి, దుద్దుకుంట వెంకటరెడ్డి, అంజినాయక్, నాగరాజునాయుడు, సచివాలయ కన్వీనర్ షంషీర్, డీలర్లు లక్ష్మీనారాయణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.
- **కదిరి అర్బన్:** మండల పరిధిలోని కే.బ్రాహ్మణపల్లి, ఎగువపల్లి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ రూరల్ మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.
- **కదిరి టౌన్:** ఎమ్మెల్సీ అభ్యర్థులు రామచంద్రారెడ్డి, వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 28, 32వ వార్డుల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ దాదాపీర్ పాల్గొన్నారు.
- **ఓడీ చెరువు:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు అన్నారు. గురువారం వైఎస్సార్‌సీపీ నాయకులు మండలంలోని నల్లగుట్లపల్లి, టీ.కుంట్లపల్లి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీదేవి, ఎంపీటీసీ సూర్యప్రకాష్ నాయుడు, సహకార సంఘం ఉపాధ్యక్షుడు మధుసూదన నాయుడు, నాయకులు చెన్నారెడ్డి, వెంకటరమణప్ప నాయుడు, మోహన్ కుమార్ నాయుడు, శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- **గాండ్లపెంట:** వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మద్దతుగా మండల వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని సోమయాజులపల్లి, వేపరాల గ్రామ సచివాలయాల పరిధిలోని పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతం జగన్మోహన్, కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఎంపీటీసీ సోమశేఖరరెడ్డి, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, మండల ఆర్బీకే చైర్మన్ శంకర్‌నాయుడు, బీసీ కన్వీనర్ లక్ష్మీనరసింహ గౌడ్ పాల్గొన్నారు.
- **ఎన్పీకుంట:** ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. గురువారం ఎంపీపీ ఈటె రాము ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రంలోని పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీలు కొత్తరంగారెడ్డి, తిమ్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సుబహాన్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ ఆదినారాయణరెడ్డి, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ నాగముణీశ్వరనాయుడు, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, రామకిష్ట, నాయకులు షామీర్‌బాషా, అల్లాబక్షు, హరిప్రసాద్‌రెడ్డి, తిరుమలనాయుడు, గోవిందు నాయక్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.
- **పుట్టపర్తి టౌన్:** శాశనమండలి ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ బలపరిచని అభ్యర్థులకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, వైఎస్సార్ సీపీ నాయకులు కోరారు. గురువారం పుట్టపర్తి పట్టణంలో పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను, పట్టభద్రలను చైతన్య పరుస్తూ పార్టీ బలపరిచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకర్గాల శాసన మండలి అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మెదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, పట్టణ కన్వీనర్ రంగారెడ్డి, కౌన్సిలర్లు సూర్యాగౌడ్, చెరువు భాస్కర్‌రెడ్డి, సాయిగీత, మాజీ కౌన్సిలర్ నారాయణరెడ్డి, నాయకులు రఘునాథరెడ్డి, సాయి, రఫీ కవిత పాల్గొన్నారు.
- **అమడగూరు:** వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతుగా మలకవారిపల్లి, తుమ్మల, కొత్తపేట, వెంకటనారాయణపల్లి, కొట్టువారిపల్లి, మహమ్మదాబాద్, నిలువురాతిపల్లి, కసముద్రం గ్రామాల్లో నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ జయప్ప పాల్గొన్నారు.
- **కొత్తచెరువు:** రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఉపాధ్యాయ అభ్యర్థుల విజయం కోసం వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గురువారం కొత్తచెరువు గ్రామంలోని దర్గా విజయనగర్, బోయవీధి, బసవన్నకట్ట, కాలనీలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వెన్నపూస విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, వాల్మీక శంకర్, ఎంపీటీసీ రఫీ, పెయింటర్ కేశవ, బళ్లారి బాబు, ఆవుల అశోక్, ప్రసాద్, జబీ, అమీర్, తదితరులు పాల్గొన్నారు.
- **పుట్టపర్తి:** బుక్కపట్నం మండలంలో పలు గ్రామాల్లో గురువారం పార్టీ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మారాల సొసైటీ అధ్యక్షుడు బాలం రమణారెడ్డి, తదితరులు ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో గోపిస్వామి, నరసింహులు, శివయ్య, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.
- **కనగానపల్లి:** వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ఆపార్టీ నాయకులు గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. జెడ్పీటీసీ సభ్యుడు మారుతీప్రసాద్, పార్టీ మండల నాయకులు కన్వీనర్ అమరనాథరెడ్డి, నాగముని ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు మద్దెలచెరువు, వేపకుంట, భానుకోట, నరసంపల్లి, తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు సుధీర్‌రెడ్డి, ప్రభాకర్, పాపన్న, పెద్దిరెడ్డి, రవి, అశోక్, నవీన్, అమరనాథరెడ్డి పాల్గొన్నారు.
- **చెన్నేకొత్తపల్లి:** ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మేడాపురం, పెద్ద మొగలాయిపల్లి, చిన్న మొగలాయిపల్లి, చెన్నేకొత్తపల్లి గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ గడప గడప కార్యక్రమ ఇన్‌చార్జ్ హరినాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహా రెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు పాల్గొన్నారు.



నల్లమాడ: సచివాలయ ఉద్యోగులను ఓటు అడుగుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కనగానపల్లి: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు

రథోత్సవ ఏర్పాట్ల పరిశీలన



తిరువీధుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

కదిరి: ఈనెల 13న జరగనున్న ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి రథోత్సవ ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి పరిశీలించారు. ఆలయ, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులతో కలిసి తిరువీధుల్లో పర్యటించారు. రథం లాగే వారితో పాటు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోడ్డుకు ఇరువైపుల కాలువలపై రాతి కప్పులు వేయాలన్నారు. అలాగే తిరువీధుల్లో దుకాణాల ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న రేకులను తొలగించాలని ఆదేశించారు. రథోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, ఆలయ కమిటీ సభ్యులపై ఉందని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, ఈఓ పట్టెం గురుప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే దేశ ప్రగతి



మాట్లాడుతున్న ఎంపీపీ ఫర్వీన్‌బాను

ఓడీ చెరువు: మహిళాభ్యున్నతితోనే దేశ ప్రగతి సాధ్యమని తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ పోలప్ప, ఎంపీపీ ఫర్వీన్‌బాను, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ కుసుమకుమారి అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి భవనంలో గురువారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం పలురువు వక్తలు మాట్లాడుతూ.. సృష్టికి మూలం స్త్రీ అని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో ధీటుగా రాణిస్తున్నారన్నారు. నేడు మన దేశానికి ఓ మహిళ రాష్ట్రపతిగా ఉండటం దేశానికే గర్వకారణం అన్నారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోపి, ఏసీ రామ్మోహన్, డీఆర్‌డీఏ డీపీఎంయూ చిన్నవెంకటప్ప, ఏపీఎం రమణప్ప, పల్లవి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

అందరి సహకారంతో మండలాభివృద్ధి



మాట్లాడుతున్న అధికారులు

ధర్మవరం రూరల్: మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేద్దామని ఎంపీపీ రమాదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కాగా ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ఎటువంటి అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయకుండా సమావేశాన్ని ముగించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మమతాదేవి, ఏఓ రామచంద్ర, వైఎస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారి చెన్నవీరాస్వామి, ఎంఈఓ సుధాకర్ నాయక్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



దోలు, నాదస్వరం వాయిస్తున్న దృశ్యం



వివిధ వేషధారణల్లో ఆకట్టుకుంటున్న చిన్నారులు

తిరువీధుల్లో ఖాద్రీశుడి వైభవం

తిరుమలలో వేంకటేశ్వర స్వామికి తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు జరిగితే ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు పక్షం (15) రోజుల పాటు జరుగుతాయి. ఈసారి ఫాల్గుణ శుద్ధ నవమి (2వ తేదీ) నాడు అంకురార్పణతో ప్రారంభమై ఫాల్గుణ బహుళ నవమి (16వ తేదీ) నాడు పుష్పయాగోత్సవంతో ముగుస్తాయి. సాక్షాత్తు బ్రహ్మదేవుడే దగ్గరుండి వీటిని నిర్వహించడం వలన బ్రహ్మోత్సవాలు అంటారు. గురువారం నాడు శ్రీవారు పగలు సూర్యప్రభ, రాత్రి చంద్రప్రభ వాహనాలపై తిరువీధుల్లో దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో నిత్యన్నదానంతో పాటు భక్తుల కాలక్షేపం కోసం ప్రతిరోజూ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

– కదిరి

అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేత

తాడిమర్రి: మండలంలోని ఎం.అగ్రహారంలో ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడిగా పని చేస్తున్న సద్దల ఆదినారాయణ (42) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఏపీడీ వెంకటాచలపతి, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏపీఓ సంజీవరెడ్డి, ఈసీ అశోక్ కుమార్‌రెడ్డి తదితరులు గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం అంత్యక్రియల కోసం రూ.15 వేల తక్షణ సాయం అందించారు. రూ. 6 లక్షల బీమా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు హరి, సన్నప్పయ్య, క్షేత్ర సహాయకులు శ్రీనివాసులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యపై అధికారుల విచారణ



మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న తహసీల్దార్ మధునాయక్

తనకల్లు: మండల పరిధిలోని దండువారిపల్లిలో అప్పుబాధ తాళలేక రైతు సిద్ధా విదీష్‌నాయుడు పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై గురువారం తహసీల్దార్ మధునాయక్ ఆధ్వర్యంలో మండల కమిటీ గ్రామంలో విచారణ చేపట్టింది. పంటల సాగుకు పెట్టుబడి కోసం అప్పులు చేసినట్లు మృతుడి కుటుంబ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పంటల్లో వరుసగా నష్టాలు రావడంతో అప్పులు ఎలా తీర్చాలో అని నిత్యం మధనపడుతూ ఉండేవాడని, ఆ బాధతోనే ఈ నెల 4వ తేదీన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. విచారణ నివేదికను పై అధికారులకు పంపనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ శ్రీహరినాయక్, సర్పంచ్ మునేనాయక్, వీఆర్వో నరసింహులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి



గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

గాండ్లపెంట: మండలంలోని పశు యజమానులు ఆవులు, గేదెలు గాలికుంటు వ్యాధి బారిన పడకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి చెన్నకేశవులు నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో 128 ఆవులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈనెల 31వ తేదీ వరకూ అన్ని గ్రామాల్లో పశువులకు టీకాలు వేస్తామని వెల్లడించారు.

బత్తలపల్లి: గాలికుంటు వ్యాధి సోకిన పశువుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చూపొద్దని పశువైద్యాధికారి గురున్నాథరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నల్లబోయనపల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి సోకిన పశువులు నోటిలోనూ, కాళ్ల గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుతాయన్నారు. అనంతరం గ్రామంలో 186 పశువులకు టీకాలు వేశారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

అమడగూరు: గ్రామస్తులంతా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. గురువారం రాత్రి గంగిరెడ్డిపల్లి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ.. చాలా మంది మోసపోతూ పోలీసులను ఆశ్రయిస్తున్నట్లు తెలిపారు. తెలియని మెసేజ్, ఫోన్‌కాల్స్‌కు స్పందించొద్దని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే 100 కాల్ చేయాలన్నారు. కేసులకు సంబంధించి ఇరువర్గాల వారు రాజీ అయితే లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. అనంతరం పలు కేసులు, చట్టాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ఉచితంగా లైసెన్స్ చేయిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జమేదారు సుధాకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు నులిపురుగుల నిర్మూలనపై అవగాహన సదస్సు

బత్తలపల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నులిపురుగుల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ సాయిమనోహర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంఈఓ, వైద్యాధికారులు, కేజీబీవీ ఎస్‌ఓ, మహాత్మాజ్యోతి బాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్స్, మండలంలోని అన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం, ప్రిన్సిపాల్స్, సీడీపీఓ, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్‌ఎంలు అందరూ అవగాహన సదస్సుకు హాజరుకావాలని కోరారు.

నల్లచెరువు: నేషనల్ డివార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం) సందర్భంగా శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులు, ప్రవేట్ పాఠశాలల యజమాన్యాలతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శకుంతల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపిక



వంశీకృష్ణను అభినందిస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి

ధర్మవరం అర్బన్: స్థానిక కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థి వంశీకృష్ణ సౌత్‌జోన్ చెస్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఇటీవల ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యాడని పేర్కొన్నారు. చెన్నైలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభమయ్యే సౌత్‌జోన్ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తాడన్నారు. వంశీకృష్ణను వైస్ ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ అభినందించారు. కార్యక్రమంలో పీడీ ఆనంద్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీవుల్లా, కిరణ్‌కుమార్, గోపాల్ నాయక్, పావని, భువనేశ్వరి, పుష్పావతి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

తీరిన తాగునీటి సమస్య



జానకంపల్లిలో బోరు నుంచి పుష్కలంగా నీరు వస్తున్న దృశ్యం

పుట్టపర్తి: బుక్కపట్నం మండలం, బుచ్చయ్యగారిపల్లి పరిధిలోని జానకంపల్లిలో గురువారం బోరు వేయించడంతో పుష్కలంగా నీరు పడ్డాయి. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తాగునీటి సమస్య పరిష్కరించేందుకు బోరు వేయిస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామంలో బోరు వేయించడంతో తాగునీటి సమస్య పరిష్కారమైందని వైఎస్సార్‌సీపీ నాయకుడు బట్టల కేశప్ప, వైస్ సర్పంచ్ కృష్ణారెడ్డి తెలిపారు.